## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 2. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 3. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 4. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 5. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 6. | ఆహార విజ్ఞానము | 110.00 |
| 7. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 8. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 9. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 10. | పథ్యములు - అపథ్యములు | 50.00 |
| 11. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 12. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 25.00 |
| 13. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 14. | విశిష్ట యోగసాధనలు - 2 | 30.00 |
| 15. | కుబేర ముద్ర | 30.00 |
| 16. | శ్రీసూక్తము | 20.00 |

స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా 240.00

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు | హైదరాబాద్ | 94909 94835 |

### సమస్త కోరికలనూ తీర్చే కల్పవృక్షము

# కుబేర ముద్ర



డా|| ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

# కుబేర ముద్ర

ఎడిటర్ : గురు సీతారామ్

శ్రీ జయ నామ సంవత్సరం
ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి, ఆదివారం
5.10.14.

వెల : రూ. 30.00

ప్రతులకు :
పి. సీతారాముడు
కోమటిగుంట,
సీసలి (పోస్టు), కాళ్ళ మండలం,
ప.గో. జిల్లా - 534 237.
ఫోన్ నెం. : 90106 47325
78421 33860

డి.టి.పి. :
ఇంద్రా, కోమటిగుంట

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, కోమటిగుంట

ప్రింటర్స్ :
అఖండ గురుసత్తా ప్రింటర్స్, కోమటిగుంట



ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం



ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో
ఈ పుస్తకము పునర్ముద్రించబడినది.


| | |
|---|---|
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీ వి. శ్రీనివాసరాజు | హైదరాబాద్ |
| శ్రీమతి ఏ. శారద | హైదరాబాద్ |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీమతి ఎమ్. సరళాకుమారి | విశాఖపట్నం |

పై పరిజనులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# సమస్త కోరికలనూ తీర్చే కల్పవృక్షము కుబేర ముద్ర

10.12.04 న గుంటూరు జిల్లా నంబూరులోని సూర్యవిద్యా కేంద్రములో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన సాధనా విధానము





✧❋✧❋✧

❋ ఈ కుబేర ముద్ర గురించి నేను చదివి అవగాహన చేసుకున్న దాన్ని బట్టి దీనిని "కల్పవృక్ష ముద్ర" అని కూడా అనవచ్చు.

-- మీరు ఏం కోరుకుంటే అది జరుగుతుంది.

❋ ముద్ర అంటే సీల్.

లెటర్ హెడ్ వాటి మీద అపాయింట్‌మెంట్ ఆర్డరు అదీ ఇస్తాం. కాని దాని మీద ఒక ముద్ర లేకపోతే ఆ ఆర్డర్ పనిచేయదు.

అలాగే ఇది, మహాలక్ష్మి ముద్ర మీరు వేస్తున్నారు.
వనరుల యొక్క ముద్ర.

❋ మీ యొక్క ఆరోగ్యమునకు,

-- కుటుంబములో ఉన్న వ్యక్తుల యొక్క ఆరోగ్యమునకు,

-- ప్లస్ మీకు ఉన్న సమస్యలకు దీన్ని ఉపయోగించుకోండి.

"ఈ ముద్ర పెట్టుకుని ఇలా అనుకుంటే
అయిపోతుందా మాస్టారూ?"

శ్రీ మీరు ఋషులను అడగండి.
మీరు నన్ను కాదు అడగవలసినది.
దీనిని వాళ్ళు చెప్పారు.

✧❋✧❋✧

ఓం ............. ఓం ............. ఓం .............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

❋ ప్రాచీన కాలం నుంచి శక్తి అనేది అసురులు, రాక్షసులు, పిశాచముల చేతిలో ఉన్నది. అన్ని యుగాల్లోనూ.

సత్యయుగంలో కావచ్చు, త్రేతాయుగంలో కావచ్చు, ద్వాపర యుగంలో కావచ్చు, కలియుగంలో కావచ్చు.

దీని భావం అర్థం చేసుకోండి. అప్పుడు ఇక్కడ మనం కలసి చేస్తోన్నటువంటి సాధనల యొక్క విశిష్టత అర్థమవుతుంది.

❋ చిన్న కుర్రాడి చేతిలో బ్లేడు పెడితే కోసుకుని ఏడుస్తాడు.
దొంగాడి చేతిలో బ్లేడు ఉంటే మన జేబులు ఖాళీ అవుతాయి.
సర్జన్ చేతిలో బ్లేడు ఉంటే మన జీవితాలు బాగుపడతాయి.

బ్లేడు ఒకటే. బ్లేడులో తేడా ఏం లేదు.

తేడా ఉన్నది వాడు చిన్న పిల్లవాడా? అంటే బుద్ధిహీనుడా అని. బుద్ధిహీనుడా అనకుండా మర్యాదకి మనం ఏమంటున్నాం? చిన్న పిల్లవాడు అంటున్నాం. యాక్చువల్‌గా చిన్న పిల్లవాడు అంటే బుద్ధిలేనివాడు అని అర్థం. అంతే కదా!

బుద్ధిహీనుడా అంటే మరి పెద్దవాళ్ళకి కోపం వస్తుంది కనుక, కాదండీ మీరు చిన్న పిల్లల్లాంటి వాళ్ళు అంటే ఎంతో ఆనందంగా ఉంటుంది. దాన్ని బట్టే మనం ఎంత బుద్ధిహీనులమో అర్థమవుతోంది.



***అందుచేత మొదటిది ఏమిటి?***

<u>బుద్ధిహీనత్వం.</u>

దానివల్ల శక్తి దురుపయోగం అవుతుంది.

బ్లేడు యొక్క ఉదాహరణలో బ్లేడుని శక్తి అనుకుంటే చిన్న పిల్లవాడి చేతిలో ఏమవుతుంది? వాడికి కోసుకోకుండా, ఇంకొకళ్ళకి ప్రమాదం కలుగకుండా చూసుకుంటే, అదే పదివేలు.

***రెండవది ఎవం చేతిలో చెప్పాన్నేను?***

జేబు దొంగ చేతిలో అదే బ్లేడు ఉంటుంది, మనం సుఖపడిపోతాం. ఎందుకంటే, బజారుకు వెళ్ళి ఓ పది వేల రూపాయల పుస్తకాలు కొనుక్కుందాం అని బయలుదేరాను. జేబుదొంగాడు పది వేలూ కాజేసేశాడు. నాకెంత హాయో!

ఎందుకు హాయి? ముందు పుస్తకాల షాపుకు వెళ్ళక్కర్లేదు. అక్కడ ఏ పుస్తకాలు కొనాలి అని చూసుకోవక్కర్లేదు.

***అంటే ఏమిటన్నమాట?***

❋ బాధ్యతను సక్రమంగా చేయలేనటువంటివాడు దొంగాడే.

పిల్లవాడు అంటే ఎవడన్నాను నేను? బుద్ధిహీనుడు.

అంటే శక్తి ఉందని కూడా వాడికి తెలియదు. ఆ శక్తిని మనం ఉపయోగించుకోవచ్చని తెలియదు. ఒకవేళ వాడు బైఛాన్స్ ఆ శక్తిని ఉపయోగించుకోవాలనుకున్నా ఏమవుతుంది? ప్రమాదాలు వస్తాయి.

రెండవ వాడికి అసలు గొడవలేదు. వాడి దగ్గర ఉన్న శక్తి పోతుంది. ఎవడి వల్ల పోయింది? జేబు దొంగాడు వల్ల.

వాడూ ఉపయోగించింది బ్లేడే. చిన్న పిల్లవాడు ప్రమాదాలు తెచ్చుకున్నదీ బ్లేడు వల్లే, దొంగాడు ఆ శక్తినే ఉపయోగించి మన బరువులు తగ్గించాడు.

మూడవవాడు ఉన్నాడు. సర్జన్!

ఆ బ్లేడ్‌నే ఉపయోగించి మీకు జీవితాన్ని ఇస్తాడు.

అది అవగాహన లేనటువంటి అతి విచిత్రమైన మూడత్వంలో జీవిస్తున్నాం.

అది నాకు ఎలా కనిపిస్తుంది అంటే, ఒక కాంక్రీట్ గోడలా కనిపిస్తుంది. ఏం చెప్పేది వీళ్ళకి? చెప్పినా లాభం ఏమిటి?

నాకు కోపం వచ్చి వెళ్ళి కాంక్రీట్ గోడకేసి ఢీకొట్టుకున్నానను కోండి, కాంక్రీట్ గోడకేం అవుతుంది? నాకు తగులుతుంది అంతే!

కొంచెం అలాంటి పరిస్థితుల్లో ఈ మధ్య గత ఒక సంవత్సరం బట్టీ నేను జీవిస్తున్నాను. ఎక్కడ చూసినా నాకు కాంక్రీట్ గోడలే కనిపిస్తున్నాయి తప్ప, అసలు దేని గురించి ఈయన చెప్తున్నాడు అని అర్థం చేసుకునే పరిస్థితి కనీసం ఈ క్లాసులు చెప్తున్నప్పుడు కూడా కనిపించడం లేదు.

అందుచేత మీకు ఇవన్నీ ఆల్‌రెడీ అర్థం అయిపోయి, మీరు ఎందుకొచ్చారు అంటే మేం మహాలక్ష్మి సాధన చేస్తున్నాము అను కుంటే, చాలా తప్పు భావనలో ఉన్నారు మీరు.



మీకు తెలియదు ఏం సాధన చేయబోతున్నారో.

కానీ చెప్పాను కదా, కాంక్రీట్ గోడ.

మీకు అన్నీ తెలుసు అనేటటువంటి ఒక భావము.

*రెండవది చాలా పెద్ద దుర్భావం ఏమిటంటే,*

గురువులే అన్నీ చూసుకుంటారు అని.

సాయి చరిత్ర పారాయణ చేసుకోండర్రా అని చెప్తూ ఉంటాను మనుష్యులకి. వాళ్ళ యొక్క సమర్పిత భావము, అంకిత భావము చూసి నాకు ఎంత ఆనందం వేస్తుందో! గొంతుక గద్గదం అయిపో తుంది. కళ్ళమ్మట నీళ్ళు వచ్చేస్తాయి.

నాకు అసలు ఇంత భక్తి రాలేదే అనుకుంటాను.

*ఇంకా వాళ్ళు ఏమంటారో తెలుసా?*

"సాయియే చదివిస్తాడండీ మా చేత."

అంత భక్తి ఉంది వాళ్ళకి.

ఆ మూర్ఖత్వం అర్థం అవుతోందా?

లేకపోతే నిజంగా భక్తి అనుకుని మీరు ఆనందించేస్తున్నారా?

మూర్ఖత్వం అది. సాయికి ఏం ఖర్మ పట్టింది మీ చేత చదివిం చుకోవడానికి. మనకి అది ముందు అర్థం అవ్వాలి. నీ అవసరం కొద్దీ నువ్వు చదువుతున్నావు.

"మరి గురువులు అంటారుకదా!"

వాళ్ళకేం అవసరం లేదు.

❀ ఏ అవసరం లేనటువంటి వాళ్ళు ఆ మాట అంటే,
చాలా అందంగా ఉంటుంది, చాలా ముద్దుగా ఉంటుంది,
చాలా ముచ్చటగా ఉంటుంది.

కాని కోరికల యొక్క ఒక బ్రహ్మాండమైన తట్ట మన నెత్తి మీద పెట్టుకుని, ఆ మాట అనడం పెద్ద మూర్ఖత్వం.

అందుచేత మొదట అది అర్థం అవ్వాలి మనకి.

ఒక దేవత కానీ, ఒక దేవుడు కానీ, మనకి ఏదైనా ఒక పని అప్పచెప్తే ఆ పని చేయగలిగే స్థితిలో మనం ఉన్నామా, లేదా? అని ముందు ఆలోచించుకోవాలి. గబుక్కున ఒప్పేసుకోకూడదు ఏదీ.

దాని వల్ల ఏమవుతుంది అంటే,
అనేక గందరగోళాల నుంచి బయటపడగలుగుతాం.

అందుచేత, "సాయియే చదివించుకుంటాడు!"

❀ సాయి ఎందుకు చదివించుకుంటాడు?
సాయికేం పట్టిందమ్మా?
నువ్వు చదవకపోతే ఏమైపోతుంది సాయికి?

-- కోరికలు నీవా, సాయివా?
కోరికలు నీవా, భగవంతుడివా? ఎవరివి?

మరి చెయ్యాల్సింది నువ్వు.

గవర్నమెంట్ పని ఏదయినా ఉంటే, గవర్నమెంట్ డబ్బు శాంక్షన్ చేస్తుంది. ఆ డబ్బుని నువ్వు ఉపయోగించుకోవచ్చు. ఎవరి పనికి? నీ పనికి గవర్నమెంట్ శాంక్షన్ చేస్తుందని నేను అనుకోను.



నువ్వు కొట్టేస్తే అది వేరే విషయం. నువ్వు కొట్టేస్తే దానికి మనం ఏం చేస్తాం? మనం ఏం చేయలేం.

*కానీ కచ్చితంగా ఆ డబ్బు గవర్నమెంట్ దేనికి శాంక్షన్ చేస్తుందంటే,*

ఆ గవర్నమెంట్ ప్రణాళిక ఏదో ఉంటుంది.
ఆ ప్రణాళికకి మాత్రమే దాన్ని ఖర్చుపెట్టాలి.

దానికి కాకుండా నువ్వు ఖర్చుపెడితే, మినిష్టర్‌వి అయి పోతావు, పొలిటీషియన్‌వి అయిపోతావు.

శ్రీ యోగివి మాత్రం అవ్వవు.

అర్థం అవుతోందికదా!

శ్రీ అందుచేత మనకి ఆధ్యాత్మికత అంటే అర్థం అయిపోయింది
అనే ఒక భ్రమలో నుంచి మొట్టమొదట మనం బయటపడాలి.

-- ఏం అర్థం అవలేదు.
నేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రావణాసురుడూ తపస్సు చేశాడు, ఋషులూ తపస్సు చేశారు. కానీ రావణుణ్ణి అసురుడు అంటాం. రావణ ఋషి అనం.

*ఎందుకు అనం మనం?*

తను ఉపయోగించుకున్నది తన స్వార్థం కోసం ఉపయోగించుకున్నాడు.

అందుచేత ఈ అవగాహనతో ముందు మనం మొదటి మెట్టు వేసుకోవాలి.

***అది ఏమిటీ అంటే,***

- అసలు ఈ విశ్వ ప్రణాళిక ఏమిటి?
- ఈ విశ్వ ప్రణాళికలో ఉన్న శక్తులు ఏ విధంగా ఉన్నాయి? ఆ శక్తుల యొక్క నియమాలు ఏమిటి?

-- ఆ నియమాలను మనం ఉపయోగించుకోగలమా, ఉపయోగించుకోలేమా?

అదీ మనం నేర్చుకోవలసినది.

❋ ప్రకృతిలో 4 రకాలైనటువంటి శక్తులు ఉంటాయి అంటాం. దాన్నే 4 దిశలు అంటాం మనం.

❋ ఏ దిశ వైపు వెళ్తున్నావు అంటే, ఏ లక్ష్యం వైపు వెళ్తున్నావు అని అర్థం.

***కాని ఇప్పుడు మనం దిశ అంటే ఏమనుకుంటాం,***

ఉత్తర దిశ, తూర్పు దిశ, పశ్చిమ దిశ, దక్షిణ దిశ.
ఎటు తిరిగి కూర్చుంటే పుణ్యం ఎక్కువ వస్తుంది?
ఎటు తిరిగి కూర్చుంటే కష్టాలు వస్తాయి?

తూర్పుదిశలో వెళ్ళవలసినటువంటి వాడు ఉత్తరదిశలో కూర్చుంటే కష్టాలు వస్తాయి. పడమట వెళ్ళవలసినటువంటి వాడు తూర్పు దిశ వైపు వెళితే ఏమవుతుంది? కష్టాలు వస్తాయి. ఎందుచేత అంటే, అక్కడికి వెళ్ళకుండా ఇంకా దూరానికి వెళ్ళిపోతాడు.

అందుచేత అర్థం అవుతోందికదా, దిశ అంటే ఏమిటి?
మీ జీవితాలు ఏ లక్ష్యము వైపు వెళుతున్నాయి అని?



- జ్ఞాన సంపాదన వైపు వెళితే దాన్ని పూర్వ దిశ అంటాం.
- ధన సంపాదన వైపు వెళితే ఉత్తర దిశ అంటాం.
- ఇతరుల కోసం పని చేస్తోన్నపుడు పశ్చిమ దిశ అంటాం. ప్రకృతి రహస్యాలు తెలుసుకోవటానికి చేసే దిశ పశ్చిమ దిశ.
- వీటన్నిటినీ కూడా ఒక విశేషమైన లక్ష్యము వైపు నియామకము చేస్తే, యమము చేస్తే దాన్ని దక్షిణ దిశ అంటాం.

అందుచేత ఇంతకీ ఏ దిశ వైపు చేయాలో దేన్ని బట్టి అర్థమవుతుంది? నువ్వు ఏం చేస్తున్నావు అని? నీ ఉద్దేశ్యం ఏమిటీ అని?

❋ ఈ నాలుగు దిశలకి తంత్రములో నాలుగు పేర్లు చెబుతారు.

-- మహేశ్వరి, మహాలక్ష్మి, మహా సరస్వతి, మహాకాళి లేక మహారుద్ర.

రామకృష్ణ పరమహంస మహాకాళీ ఉపాసన చేశాడు.
శ్రీరామశర్మ ఆచార్య మహాకాల ఉపాసన చేశాడు.

మహాకాళీ, మహాకాల అంటే అర్థం ఏమిటసలు?
ఈ కాలం ఏమిటి?

చిన్నపిల్లవాడు పెద్దపెద్ద మాటలు మాట్లాడితే "నోర్మూయ్, నీకు ఇంకా ఆ స్థితి రాలేదు" అంటాం. పెద్దవాడు చిన్న కుర్రాడిలా మాట్లాడితే మళ్ళా నోర్మూయ్ అంటాం. అంటే ఏంటి తేడా అక్కడ?

కాలము. వయస్సు యొక్క తేడా.

చిన్న పిల్లవాడు చిన్న పిల్లవాడి వయస్సులో ఏం చేయాలో

అది చేయాలి. పెద్దవాడు పెద్దవాళ్ళ వయస్సులో ఉన్నప్పుడు ఏం చేయాలో అది చేయాలి.

కానీ ఇక్కడ జమకూడినటువంటి మనం అందరం, ఈనాడు ఉన్న మానవులందరూ కూడా మనకి నచ్చినా నచ్చకపోయినా, మొట్ట మొదట మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే,

- మనము 3 స్థితులలో ఉన్నాము.
  నర కీటకములు, నర పశువులు, నర రాక్షసులుగానే ఉన్నాము.
- ఇంకా మనకి మనిషి స్థితి రాలేదు అన్నది ముందు అవగాహన చేసుకుంటే తప్ప సాధనలో గానీ, ఎందులో గానీ మనం ముందుకు వెళ్ళలేము.

ఈ విషయాలు మనకి నచ్చకపోవచ్చు. నచ్చనంత మాత్రాన, ఇప్పుడు డాక్టర్ దగ్గరకు వెళ్ళి అతను బ్లడ్ టెస్ట్ ఏదో చేశాక మీ బ్లడ్ కరెక్ట్‌గానే ఉంది అంటే ఆనందమే కదా! కాని అందులో ఈ షుగర్ ఉందండీ, 380 క్రియోటిన్స్ ఉన్నాయండి, కొలెస్ట్రరాల్ ఉంది అని చెప్పాడనుకోండి, అది బాధ పడవలసిన విషయం ఏమీ కాదు.

దాని వల్ల మనకి మనలో ఉన్న లోపాలు అర్థం అవుతాయి. ఇమ్మీడియట్‌గా దానికి తగిన మందు వేసుకుంటే బ్రతుకుతాం.

"ఆ! నాకు రోగం ఉందంటావా? ఎంత గట్టిగా ఉన్నానో చూడు!" అంటే, డాక్టరేం అనడు.

"నీకు ఈ బాధ ఉంది, ఈ రోగం ఉంది, నువ్వు ఈ మందు వేసుకో నాయనా!" అని చెబుతాడు.



"నాకేం రోగం లేదు!" అన్నావనుకో,

హోమియోపతీ తెలుసున్నవాళ్ళకి అలా అన్నవాడికి ఒక మందు వేయాలి అని తెలుసు. ఒక మందు ఉంది దానికి, ఓపియమ్. అంటే నల్లమందు.

*నల్లమందు తిన్నవాడికి అసలు ఏమనిపిస్తుంది అంటే,*

వాడంత ఆనంద దాయకమైనటువంటి స్థితిలో ఎవడూ లేడు. వాడికి రోగమూ లేదు, వాడికి ఏమీ లేదు.

- అందుచేత మనమందరమూ కూడా నల్ల మందు భాయిలం అన్నమాట.
- భయంకరమైనటువంటి ప్రమాదంలో మనమూ, మన కుటుంబాలు, మన జాతి, మన వంశము అన్నీ ఇరుక్కుపోతోన్నా కూడా మనం చాలా ఆనందంగా ఉన్నామనుకుంటున్నాం.
- అందుచేత ఈ మూడూ ప్లస్ ఒకటి,
  మహాలక్ష్మి, మహాకాళి, మహాసరస్వతి.
  వీటన్నింటిని కలిపితే "మహేశ్వరి".
- ఈ మూడు సాధనల పరంపర మళ్ళీ భారతదేశానికి అంద జేయాలి మనం.

కానీ ఇది అందజేస్తున్నప్పుడు నీ కోసం, నా కోసం చేసుకుంటే లాభం లేదు.

ఒక డాక్టరు వైద్య విధానం నేర్చుకుంటున్నప్పుడు వాడికి మందు వేసుకోవటానికి నేర్చుకోడు. నేర్చుకుంటాడా?